జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజల కోసం
నిజామాబాద్
శనివారం 18 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## పసుపు బోర్డుకు బడ్జెట్ లో నిధులు కేటాయించండి

### ...కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ కలిసిన ఎంపీ అర్వింద్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇటీవల పసుపు బోర్డు ఏర్పాటు చేసిన నేపథ్యంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అ-రవింద్ కేంద్ర మంత్రి నిర్మలసీతారామన్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఢిల్లీలోని కేంద్ర ఆర్థిక మంత్రి కార్యాలయంలో ఆమెను కలిసి నిజామాబాద్ కు పసుపు బోర్డు కేటాయించిన తర్వాత జరుగుతున్న పరిణామాల గురించి, రైతుల హర్షం పట్ల వివరించారు. వచ్చే నెలలో ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నిధులను కేటాయించాలని కోరారు. ఇది వరకే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బోర్డు ఏర్పాటయిందని, అధికారుల నియామకం జరిగిందని, వ్యవస్థ గత నిర్మాణం కోసం నిధులను కేటాయించాలని కోరారు.

## ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన

# పూర్తి చేయాలి

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**- బాల్కొండ, ముప్కాల్, ఆర్మూర్ మండలాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ**



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 17 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ముప్కాల్ మండలం నాగంపేట్, బాల్కొండ మండలం జలాల్పూర్, ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ గ్రామాలలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను

### నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు

## భూమిపూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే

**సీసీ రోడ్, డ్రైనేజీ పనులు నాణ్యతతో, త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను అధికారులను ఆదేశించిన -ఎమ్మెల్యే ధన్ పాల్.**




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 17**

నిజామాబాద్ నగరం 35వ డివిజన్ శివాజీ విగ్రహం జైన్ మందిర్, 36వ డివిజన్ చత్రపతి హనుమాన్ మందిర్ వద్ద ,37వ డివిజన్ అంబేద్కర్ కాలనీ ఎస్సీ సంఘం వద్ద లో మరియు 43 వ డివిజన్ లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ నగర మేయర్ నీతు%ఊ% కిరణ్ గారితో పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 14%ష్ట్ర% ఫైనాన్స్ ధ్వరా ప్రతి డివిజన్ కు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ

## ప్రతి నిరుపేదకు సంక్షేమం

**.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో గ్రామసభలు నిర్వహించాలి. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.**



## బిసిటియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా జడ్జి సునితా కుంచాల



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** బిసి ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను జిల్లా జడ్జి కుంచాల సునీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుంచాల సునితా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు అందరికీ సానిటరీ నాప్కిన్స్ అందేలా చూడాలన్నారు. తనవంతు బాధ్యతగా 4 పాఠశాల లో అందిస్తానని మిగతా దాతలు కూడా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ,గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు,బిసిటియు మహిళా అధ్యక్షురాలు నునుగొండ విజయలక్ష్మి,రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి నర్సయ్య,గౌరవ సలహాదారులు రమణ స్వామి,మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్,రఘువీర్,శివ తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ట్రాఫిక్ పోలీసులకు భారికేడ్ల అందజేత




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ మెడికవర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసే భారికేడ్లేను ట్రాఫిక్ ఏసీపీకి అందజేశారు. శుక్రవారం మెడికవర్ ఔట్ పేషంట్ ఆసుపత్రి ప్రాంగణం ఎదుట నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని ట్రాఫిక్ పోలీసులకు 50 భారికేడ్లను ఆసుపత్రి యాజమాన్యం తరపున ఆసుపత్రి హెడ్ స్వామి ట్రాఫిక్ ఏసిపి నారాయణ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రసాద్ ఎస్సైలు ట్రాఫిక్ సిబ్బంది,మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై మాల్లో అవగాహన



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:**
నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ రిలయన్స్ మాల్లో ఉద్యోగులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి నారాయణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్డు భద్రత పై నిర్వహించిన అవగాహన సదస్సులో ట్రాఫిక్ సీఐ ప్రసాద్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపవద్దని సూచించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ఇతరులకు కూడా ప్రమాదం పొంచి ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్సై చంద్రమోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 17 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ముప్కాల్ మండలం నాగంపేట్, బాల్కొండ మండలం జలాల్పూర్, ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ గ్రామాలలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. జలాల్పూర్ శివారులోని ఆయా సర్వే నంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వేనెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన



వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆయా మండలాల స్పెషల్ ఆఫీసర్లు స్రవంతి, రసూల్ బీ, బాల్కొండ ఎంపిడిఓ విజయభాస్కర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యం వల్లే నా భూమి కబ్జాకు గురైంది


**- అట్రాసిటీ కేసులు పెడుతమంటూ భయబ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** భూకబ్జా దారుల నుండి తన భూమిని తనకు ఇప్పించి న్యాయం చేయాలనీ నిజామాబాద్ నగరవాసి అదే ప్రవీణ్ వేడుకొన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ.. తన భూమికి సంబందించిన అన్ని లింక్ డాక్యుమెంట్లు ఉన్నాయని,కొందరు నకిలీ పట్టాలు సృష్టించి అట్రాసిటీ కేసులు పెడుతమంటూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రాజకీయంగా ఎదిగిన వ్యక్తులు ఏ పార్టీ అధికారంలో అంటే ఆ పార్టీ కి కొమ్ము కాస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు.ఎం అర్ ఓ కార్యాలయంలో,మున్సిపల్ లో కొంత మంది అధికారులు అమ్ముడు పోవడం వల్లనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయన్నారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిలీ పట్టాలు సృష్టించి ప్లాట్ కబ్జా చేశారని . అమర్ సింగ్ అనే వ్యక్తి వీర్ రాజ్ పేరిట నకిలీ పట్టా సృష్టించి 2018లో కబ్జా చేశారని,ఇంజక్షన్ ఆర్డర్ రావడం వల్ల ఇన్ని రోజులు నేను బయట పెట్టలేక పోయానన్నారు.. కొందరు కలసి మూటలుగా ఏర్పడి కబ్జా లు చేస్తున్నారని . బీసీ కమిషన్ వచ్చినపుడు వారికి బీసీ అట్రాసిటీ పెట్టాలని వినతి పత్రం సమర్పించామని అన్నారు. ఎం అర్ ఓ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద అడిగితే పత్రాలు కాలిపోయినట్లు ఇస్తున్నారని,ఈ విషయమై 2023లో సీపీ కి పిర్యాదు చేశామన్నారు.కేసు ఉండగానే మున్సిపల్ అధికారులు లంచాలు తీసుకొని ఇల్లుకు పర్మిషన్ ఇచ్చారన్నారు.వీర్ రాజ్ ఇప్పుడు బ్రతికి లేడని ఆయన కుమారునితో కలిసి తాను రూరల్ సీఐ కు పిర్యాదు చేశామని తమకు ఆ భూమితో ఎలాంటి సంబంధం లేదని చెప్పడన్నారు. కబ్జాదారుల చెర నుండి నా భూమిని నాకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

## పదేళ్ళుగా ఆధీనంలో ఉన్న భూమిని అధికారుల తప్పుడు రిపోర్టులతో కబ్జా

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ నగరంలోని నాగారం శివారులో 2164 సర్వే నంబర్ లోని భూమిని అధికారులు ఇచ్చిన తప్పుడు రిపోర్టులతో కబ్జా చేస్తున్నారని బాధితులు సయ్యాద్ నేమత్ అనే వ్యక్తి ఆరోపించారు. నాగారం శివారులోని ప్రముఖ మైనార్టీ విద్యాసంస్థ ప్రక్కన గల భూమిని పది సంవత్సరాల క్రితం సయ్యాద్ ఖమర్ భానుకు ప్రభుత్వం కేటాయించిందన్నారు. అది 2009 నుంచి దానిని తామే అనుభవిస్తున్నామని తెలిపారు. అయితే ఇటీవల రెవెన్యూ, ల్యాండ్ సర్వే అధికారులు గతేడాది సర్వే నంబర్ ను వేరే నంబర్ భూమి అక్కడ ఉందని తప్పుడు రిపోర్టులు ఇచ్చారని తెలిపారు. సంబంధిత భూమి ప్రభుత్వ భూమిని మార్చి ప్రైవేట్ పట్టా భూమిగా చూపడం దారుణమన్నారు. అంతేగాకుండా అటవిశాఖకు ఎన్ వోసీ కోసం దరఖాస్తు చేసిన ఎలాంటి అనుమతులు లేకపోయినప్పటికీ సంబంధిత భూమిని కబ్జా చేయడం దారుణమని అధికారుల అవినీతిపై, అక్రమాలపై జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సంబంధిత భూమిలో ఎలాంటి అనుమతులు లేకున్నా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఈ విషయంపై తహ సీల్దార్ తో పాటు మున్సిపల్ కమిషనర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



# నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే

**సీసీ రోడ్, డ్రైనేజీ పనులు నాణ్యతతో, త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను అధికారులను ఆదేశించిన -ఎమ్మెల్యే ధన్ పాల్.**







నిజామాబాద్ నగరం 35వ డివిజన్ శివాజీ విగ్రహం జైన్ మందిర్, 36వ డివిజన్ చత్రపతి హనుమాన్ మందిర్ వద్ద ,37వ డివిజన్ అంబేద్కర్ కాలనీ ఎస్సీ సంఘం వద్ద లో మరియు 43 వ డివిజన్ లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ నగర మేయర్ నీతు%ద% కిరణ్ గారితో పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 14%ష్ట్ర% ఫైనాన్స్ ధ్వరా ప్రతి డివిజన్ కు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులు నాణ్యతతో ఎటువంటి జాప్యం లేకుండా త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించడం జరిగింది. నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు వంద కోట్లు మంజూరు చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లి గారికి,ముఖ్యమంత్రి రేవంత్ గారి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 35 వ డివిజన్ ఎర్రం సుధీర్ గారు, 36 వ డివిజన్ మాస్టర్ శంకర్ గారు,37 వ డివిజన్ ఉమా రాణి,ముత్యాలు గారు,43 వ డివిజన్ స్రవంతి రెడ్డి గారు, స్థానిక నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు సంక్షేమం







**రెంజల్, జనవరి 17(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని శుక్రవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ నగర్ గ్రామం లోని 20లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కులను పంపిణీ చేసి, ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం దండిగుట్ట గ్రామంలోని 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను దశల వారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఎంత అర్హులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులను అందిస్తామన్నారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు,ఒక్క తెల్ల రేషన్ కార్డు గాని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు గాని ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఈనెల 26 నుండి రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున సంవత్సరంకుగాను 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎకరానికి రైతు భరోసా 12 వెయ్యిలకు పెంచడం జరిగిందని అన్నారు. త్వరలోనే గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చెయ్యడం జరుగుతుందన్నారు. అర్హులైన లబ్దిదారులందరికి దశలావారీగా ఇందిరమ్మ ఇండ్లు పంపిణి చెయ్యడం జరుగుతుందాన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్బిన్ హందన్, జిల్లా నాయకులు మోహన్ రెడ్డి, ఎంపీడీఓ వెంకటేష్ జాదవ్, సూపర్డంట్ ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్, మండల నాయకులు, నాగభూషణ్ రెడ్డి,జావిదోద్దిన్, సాయిబాబా గౌడ్, సురేందర్ గౌడ్, సాయి రెడ్డి,ధనుంజయ్, రాము లు,నితి న్, మోహన్,రాజు, రవి, కార్తీక్, కిరణ్, శంషాద్ధిన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలోకి జారిపోతున్న 'ఇండియా'!

'ప్రధాని మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఒక మహాకూటమి ఏర్పాటు చేయాలన్న ఆలోచన యుక్తమైనదే, అయితే అదెంతవరకు సుసాధ్యమవుతుందో నేను కచ్చితంగా చెప్పలేను' జూన్ 2023లో ఇండియా కూటమి సీనియర్ నాయకుడు ఒకరు అన్న మాట అది. ఆ రాజకీయ దురంధరుడు చాలా జాగ్రత్తగా చెప్పిన ఆ మాటలు ఇప్పుడు దాదాపుగా రుజువయ్యాయి. పద్దెనిమిది నెలల క్రితం రోహిణీ కార్తె రోజుల్లో పాట్నాలో విభిన్న రాజకీయ స్వభావాలతో వ్యవహరించే వివిధ రాజకీయ పక్షాలు అసంభవమనుకున్న బీజేపీ వ్యతిరేక రాజకీయ కూటమి నేర్పాటు చేశాయి. సార్వత్రక ఎన్నికల అనంతరం ఆ కూటమి చీలిపోవడం ప్రాంభమయింది. ఆ చీలిక ప్రక్రియ ఇప్పుడు దాదాపుగా పూర్తయిందని చెప్పవచ్చు. ఇండియా కూటమి దాదాపుగా అస్తమించింది. దానికి అంత్యక్రియలు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన పిమ్మట తప్పక జరుగుతాయి. గత సార్వత్రక ఎన్నికలలో మోదీ నేతృత్వంలో బీజేపీ 400 లోక్‌సభ సీట్లను సాధించాలని మోదీ నేతృత్వంలోని బీజేపీ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అడ్డుకునేందుకు ప్రభవించిన ఇండియా కూటమి లక్ష్య పరిపూర్తి అనంతరం ఎంతో కాలం సమైక్యంగా ఉండలేక పోయింది. తగ్గిన మెజారిటీతో నరేంద్ర మోదీ మళ్లీ ప్రధానమంత్రి అయ్యారు. ఆ తరువాత జాతీయ ప్రాథమ్యాల కంటే రాష్ట్ర స్థాయి రాజకీయ అవసరాలు, ఒత్తిళ్లే ఇండియా కూటమి రాజకీయాలను ప్రభావితం చేయడం ప్రారంభమయింది. బెంగాల్‌లో మమతా బెనర్జీ, వామపక్షాలు సమైక్యంగా పనిచేసేందుకు ఆమోదయోగ్యమైన ప్రాతిపదిక ఏమైనా ఉన్నదా? పోనీ, అటువంటి ప్రాతిపదికను కనుగొనేందుకు మమత, వామక్షాలు ప్రయత్నించగలవని ఎవరూ భావించలేరు. బిహార్‌లో శత్రువులుగా మారిన స్నేహితులు, తిరిగి స్నేహపూరిత శత్రువులుగా మారిన నితీశ్ కుమార్, లాలూప్రసాద్ యాదవ్‌ల మధ్య ఎప్పుడైనా పరస్పర విశ్వాసమున్నదా? కశ్మీర్ లోయలో ఆధిపత్యానికి తీవ్రంగా పోటీపడే ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తి ఇంకా ఎంతకాలం ఒకే కూటమి(ఇండియా)లో ఉండగలుగుతారు? మహా రాష్ట్రలో శివసేన (ఉద్ధవ్) తన మిలిటెంట్ హిందుత్వ గతాన్ని తన ఇప్పటి అస్పష్ట వర్తమానంతో ఇంకెంత కాలం సామరస్యంగా ఉంచగలుగుతుంది? జాతీయ ఎన్నికలలో నరేంద్ర మోదీ, బీజేపీ ఉమ్మడి శత్రువులే అయినప్పటికీ రాష్ట్ర స్థాయిలో సమీకరణాలు తప్పక మారతాయి. మారాయి కూడా. ఢిల్లీలోనే ఈ వాస్తవం తేటతెల్లంగా కనిపిస్తోంది. ఎనిమిది నెలల క్రితం దేశ రాజధానిలో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలుగా కలిసికట్టుగా పోరాడాయి. అదే సమయంలో పంజాబ్‌లో ప్రత్యర్థులుగా ఎన్నికల బరిలో నిలిచాయి. ఒకే కూటమిలో ఉన్నా ఇరు పార్టీల మధ్య సఖ్యత లోపించింది. రాజకీయ అంకగణితం నుంచి లబ్ధి పొందడానికి ఎంతగా ప్రయత్నించినా కాంగ్రెస్, ఆప్‌ల మధ్య దృఢ అనుబంధం లేనేలేదు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ శిథిలాల నుంచే రాజకీయ అంకుర పక్షమైన ఆప్ ప్రభవించిందనే సత్యం విస్మరించరానిది 2011లో అవినీతికి వ్యతిరేకంగా అరవింద్ కేజ్రీవాల్ నిర్వహించిన ఉద్యమమే మన్మోహన్ సింగ్ ప్రభుత్వాన్ని బలహీనపరిచింది. ఢిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక వాతావరణాన్ని సృష్టించింది. ఈ పరిస్థితిని 2014 సార్వత్రక ఎన్నికలలో తన ప్రయోజనాలకు బీజేపీ పూర్తిగా వినియోగించుకున్నది. ఢిల్లీకి వరుసగా 15 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ నాయకురాలు షీలా దీక్షిత్‌ను మట్టి కరిపించారు. అయితే అంతిమంగా కాంగ్రెస్ బయట నుంచి ఇచ్చిన మద్దతుతో ఢిల్లీలో ప్రభుత్వాన్ని కేజ్రీవాల్ ఏర్పాటు చేశారు. దేశ పురాతన రాజకీయ పక్షానికి కొత్తగా రాజకీయాలలోకి వచ్చిన కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్‌కు మద్దతునివ్వడం తప్పనిసరి అయింది. దరిమిలా దేశ రాజధానిలో కాంగ్రెస్ వైభవం క్షీణించి పోయింది. ఒక దశాబ్ద కాలంగా ఢిల్లీ నుంచి లోక్‌సభకు గెలిచిన కాంగ్రెస్ నేత ఎవరూ లేరు. కనుకనే ప్రస్తుత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేయడం ద్వారా తన మనుగడను కాపాడుకునేందుకు, తన సత్తాను నిరూపించుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. గత సార్వత్రక ఎన్నికలలో వలే కలిసికట్టుగా పోటీ చేసేందుకు అటు ఆప్ గానీ, ఇటు కాంగ్రెస్ గానీ ప్రయత్నించనే లేదు. పైగా ఇరు పార్టీలు పరస్పరం తీవ్ర విమర్శలు చేసుకుంటున్నాయి. వాటి మధ్య మాటల యుద్ధం అదుపు తప్పుతోంది. ఈ పరిస్థితి బీజేపీకి తన గెలుపుపై భరోసానిస్తోంది. గత ఏడాది హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో ఆప్‌తో పొత్తు పెట్టుకునేందుకు రాహుల్ గాంధీ అంగీకరించారు. అయితే తమ విజయంపై మితిమీరిన విశ్వాసంతో హర్యానా పీసీసీ నాయకులు ఆప్‌తో పొత్తుకు అంగీకరించలేదు. పొత్తు ప్రయత్నాలను విఫలం చేసేందుకు చేయవలసినదంతా చేశారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయిన కాంగ్రెస్, ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేయవలసిన అగత్యంలోకి పడిపోయింది. ఇప్పుడు కేజ్రీవాల్ కాంగ్రెస్‌తో పొత్తుకు ససేమిరా అన్నారు. అంతేకాకుండా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ను గెంటివేయాలని కూడా ఘోషించారు! ఇండియా కూటమి ఆవిర్భావం నుంచి దాని ప్రస్థానాన్ని సింహావలోకనం చేస్తే నాయకుల అహమికలు, ఆకాంక్షలు ఎంత పరస్పర విరుద్ధంగా ఉన్నాయో ఆశ్చర్యం గొలుపుతుంది. ఆ మాటకొస్తే ఆ నాయకులు అసలు ఆ మహా కూటమి నిర్మాణానికి ఎలా పూనుకున్నారా అని అంతులేని విస్మయమూ కలుగుతుంది. మోదీ వ్యతిరేక ప్రతిపక్ష కూటమిని తొట్ట తొలుత ప్రతిపాదించిన నితీశ్ కుమార్ 'ఇండియా' నుంచి వైదొలిగిన మొట్టమొదటి నేత కావడం గమనార్హం. ఇండియా కూటమికి కన్వీనర్‌గా ఉండాలన్నది ఆయన ప్రగాఢ ఆకాంక్ష. అయితే ఇతర భాగస్వామ్య పక్షాలు అందుకు ససేమిరా అనడంతో నితీశ్ ముందుగానే ఇండియా కూటమి నుంచి నిష్క్రమించి తన కొక భద్ర బాటను ఎంచుకున్నారు. బెంగాల్‌లో వామపక్షాలతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడాన్ని మమతా బెనర్జీ క్షమించరుగాక క్షమించరు. పైగా అన్ని విధాల తనకు జూనియర్ అయిన రాహుల్ గాంధీ కంటే తాను తక్కువ స్థానంలో ఉండవలసిరావడాన్ని ఆమె అంగీకరించలేక పోయారు. కాంగ్రెస్ ఆధిపత్యాన్ని ఆమె ప్రశ్నించారు, వ్యతిరేకించారు. ఇక కాంగ్రెస్ నాయకత్వంలో ఒక బలమైన వర్గం లోక్‌సభలో తమకు 99 స్థానాలు దక్కడాన్ని ఒక మహా విజయంగా పరిగణించింది. తమ పార్టీ పునరుజ్జీవితమవుతున్నదని విశ్వసించింది. క్షేత్ర స్థాయి వాస్తవాలను విస్మరించింది. ప్రజల మద్దతు ఇక పూర్తిగా ఉంటుందని భ్రమ పడింది. అధికార కైవసానికి తాము చేరువవుతున్నామని నమ్మింది. కూటమిని పటిష్ఠం చేయగల బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల నేత శరద్ పవార్.